మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 23 జూలై 2024 పేజీలు 8

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్

## - మంత్రి జూపల్లి కృష్ణారావు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల ఆరాధ్య దైవం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని ఆయనను ఆదర్శంగా తీసుకొని తెగింపుతో లక్ష్యాన్ని సాధించాలని అన్నారు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ను బహుజనులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నవాబుల ఆగడాలను తట్టుకోలేక ప్రజలను మమేకం చేసి విరోచిత పోరాటంతో మొఘల్ చక్రవర్తులను గద్దె దింపాడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు అంతకుముందు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ రామన్ గౌడు స్థానిక ప్రజాప్రతినిధులు కల్లుగీత కార్మికులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద నీరు భారీగా వచ్చి చేరుతున్న వరద





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న మహారాష్ట్ర కర్ణాటక లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఆల్మట్టి ప్రాజెక్టు, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురుస్తున్నందు వల్ల ప్రాజెక్టుకు ముందుగానే పూర్తిస్థాయి నీటిమట్టం తో చేరుకు న్నది. ఎగువ నుంచి 1,69,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 37 గేట్లు తెరిచి 1,45,410 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,302 క్యూసెక్కుల నీటిని, బీమా లిఫ్ట్ 1కు 1300 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 42, కుడి కాలువ ద్వారా 584 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 640 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7,645 నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 1,78,783 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

## సజావుగా పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

### - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 219 పాటశాల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు పూర్తి అయ్యాయని మిగిలిన 39 పాఠశాలలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు మెజర్మెంట్ బుక్ (యం.బి) సమర్పించాలని యం.బి తో పాటు పనులు సజావుగా నాణ్యతతో పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. మండల విద్యా అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాటశాల కమిటీ చైర్మన్ ధ్రువీకరణ పత్రం పై సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పని ప్రారంభం కాక ముందు ఫోటో, పని జరుగుతున్నప్పుడు ఫోటో, పూర్తి అయిన తర్వాత ఫోటో ఖచ్చితంగా జత చేయాలని అప్పుడే బిల్లులు పాస్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలిపోయిన 39 పాఠశాలల పనుల పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తి చేసి యం.బి లు పంపించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు తదితరులు వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

## - కళకళలాడుతున్న జూరాల ప్రాజెక్టు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడడంతో కర్ణాటక ప్రాంతంలోని ఆల్మట్టి నారాయణపూర్ డ్యాం, కర్ణాటక మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు రావడంతో 1లక్ష 50 వేలపైన క్యూసెక్కులు నీటి ప్రవాహం రావడంతో జూరాల ప్రాజెక్టు నీటి ప్రవాహం పెరిగినది. ఇప్పటికే 32 గేటులను తెరవడం జరిగింది. అదేవిధంగా పవర్ జనరేట్ ని కూడా నాలుగు యూనిట్లు స్టార్ట్ కావడం జరిగినదని తెలిపారు.ప్రతి ఒక రైతు ముఖంలో సంతోషం కండల్లో కనిపిస్తుంది. వ్యవసాయము పనులు ప్రారంభించి నాట్లు వేయడం జరుగుతుంది. గత సంవత్సరం సరైన వర్షాపాతం లేక రైతులు కొంత ఇబ్బందులను ఎదుర్కొన్నార కానీ ఈ సంవత్సరము వర్షాలు బాగా కురవడం వల్ల డ్యాములు నీళ్లు రావడంతో నది, రిజర్వాయర్, కాల్వలు చెరువులో నీళ్లతో జలమయంతో నిండుగా కాబోతుంది దీనితో రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ ఉరుకుందు, హనుమంతు, ప్రభాకర్ గౌడ్ కురుమన్న, ఈశ్వర్, రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బా పూలే మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్, బి.యం.సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రములో మహాత్మా జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు. మహాత్మ జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాల ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గద్వాల ప్రాంతం విద్యారంగంలో వెనుకబడి ఉండేది. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటి విద్య రంగ అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది గతంలో మీ ప్రాంతంలోని విద్యారంగా అభివృద్ధి కొరకు వివిధ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలో ప్రతి మండలంలో ఇంటర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వివిధ కోర్సులకు సంబంధించిన కళాశాలను కూడా గద్వాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ధరూర్ మండల కేంద్రంగా గట్టు కే.టి దొడ్డి విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత చదువును పై చదువులకు గద్వాలకు డిగ్రీ చదువుకోవాలనుకున్న దూరంగా కావడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న యువతి కొరకు ధరూర్ మండల కేంద్రములో గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు అందుబాటులో ఉండే విధంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి తరగతి 300 మంది విద్యార్థులతో త్వరలో తరగతులు ప్రారంభం జరుగుతుంది ఇప్పటికి 180 మంది విద్యార్థినిలు అడ్మిషన్ పొందడం జరిగింది. ఈ ప్రభుత్వంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భవిష్యత్తులో గద్వాల ప్రాంతాల్లో మరింత విద్యారంగం అభివృద్ధి చేసే విధంగా నా వంతు కృషి చేస్తామని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో రాష్ట్రంలో కన్నా మరింత అభివృద్ధి చేసే విధంగా ముఖ్యంగా విద్య వైద్య ఇరిగేషన్ పైన అభివృద్ధి చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ శ్రీనివాసరెడ్డి, సత్య రెడ్డి, డి.ఆర్ విజయ్, అజయ్, ఉరుకుందు, హనుమంతు , కురుమన్న, రఘువర్ధన్ రెడ్డి, డి.వై రామన్న, రాఘవేంద్ర రెడ్డి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ రెడ్డి, దేవన్న, సంజీవ్, ప్రవీణ్, ప్రిన్సిపల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి
### - జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి ఆయన పిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించాలని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి భూ ఫిర్యాదులు 02, పరస్పర గొడవలు 03, భార్యాభర్తల గొడవలు 01 మొత్తం 06 ఫిర్యాదులు అందాయి.

## ప్రైవేటు పాఠశాలల్లో వసతులు కరువు



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ లోని శ్రీ చైతన్య స్కూల్ లో సరిగా సదుపాయాలు లేవని తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు. స్కూల్లో ప్రార్థన చేయడానికి%యఎ% మరియు అడుకోవడానికి చిన్న ప్లే గ్రౌండ్ కూడలేదు స్కూల్ చిన్నపాటి స్థలంలో ఉండడం వల్ల మరియు ఇండ్ల మధ్యలో ఉండడంతో బాత్రూంకు పోవడానికి కూడా స్థలం లేక చుట్టుపక్కల ఉన్న ఇండ్ల పక్కలకు పోయి బాత్రూమ్ కు పోయే పరిస్థితి ఉంది సదుపాయాలు సరిగా లేనప్పుడు స్కూల్ ని సదుపాయాలు వుండే విదంగా ఉరి బయట ఎర్పాటు చేసుకోవాలని చెప్పలేని స్థాయిలో అదికారులు వున్నారు లేవని ఎవరైనా కంప్లైంట్ చేస్తే వచ్చిన అధికారులు ఎందుకు వస్తారో ఎమి చూస్తారో అర్థం కాని పరిస్థితి. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి స్కూల్ పిల్లలకు న్యాయం చేయగలరని కాలనీ వాసులు కోరుతున్నారు. అలాగే అధికారులు కూడా ఫోన్ ద్వారా కాకుండా లైవ్ లో స్కూల్ కు పోయి ప్రేయర్ చేసే సమయంలో, గేమ్స్ ఆడుకునే సమయంలో, ఇంటర్వెల్ సమయంలో పోయి వెళ్లి చూస్తే అధికారులకు అప్పుడు అర్థమవుతుంది.

## వైభవంగా అల్లిపీరా స్వాములవారి ఆరాధన మహోత్సవాలు





**ఐజ మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ అల్లిపిరా స్వాములవారి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ పీఠాధిపతి శ్రీ గురు గాజి హుస్సేన్ పీరా స్వాములవారు మరియు హమీద్ హుస్సేన్ స్వామి హాజరయ్యారు. భక్తులను ఉద్దేశించి ఉపన్యాస ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. తనందిత జీవితంలో గురుకృప ఎంతో అవసరం అన్నారు. ప్రతి మానవుడు హింసను వేడి అహింసా మార్గంలో నడవాలన్నారు. తమ తమ పిల్లలను చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపుమొగ్గు చూపితే వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమమవుతుందన్నారు. నడిగడ్డ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గురువు గారిని కోరినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. తెలిపారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒక్కటే అన్నారు. గుడికల్ స్వామి ముస్లిమ్స్ గా ఉన్నారే గాని కులమతాలకు అతీతంగా బోధ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ జ్ఞాన బోధ లో నడవాలని సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి
### - ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్ పిలుపునిచ్చారు. బిజెపి వనపర్తి మండల కార్యవర్గ సమావేశాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్ ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో సోమవారం నిర్వహించారు. ఈ మున్నూరు రవీందర్ మాట్లాడుతూ..... రెండు మాసాల క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్ లో ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపకు గడపకు చేరవేసి క్రియాశీలకంగా పనిచేయడం కారణంగానే ప్రతి పోలింగ్ బూత్ లో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు పెద్ద ఎత్తున ఓటు వేశారని ,ఓటమికి కృంగిపోకుండా పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఓట్లను సంకల్పంగా తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ....ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏది అమలుకు నోచుకోలేదని ప్రతి మహిళకు నెలకు రూ.2500 , ప్రతి ఎకరానికి రైతు భరోసా రూ.15వేలు , కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపు ,రైతు కూలీలకు ఏటా రూ.12,500 , నిరుద్యోగ భృతి రూ.4వేలు , ఆసరా పెన్షన్లు రూ.4వేలు , ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ, 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.... జూన్ నెలలో రైతులకు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం రూ.12,500/- రైతు భరోసా డబ్బులు రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటుందని వారం రోజుల్లో రైతు భరోసాను విడుదల చేసి కాంగ్రెస్ నిజాయితీని నిరూపించుకోవాలని, పార్టీ పై ప్రభుత్వం పై పట్టు లేని రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్లు, పారిశ్రామికవర్గాల నుండి 10% కమిషన్లు వసూలు చేస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసిన బూత్ కమిటీ అధ్యక్షులను శక్తి కేంద్ర ఇంచార్జ్లు, మండల నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలరాజు ,మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ గౌడ్, పి రాజేందర్, యువ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ నాయక్ ,నాయకులు అంజి, చిన్నయ్య యాదవ్ ,మంద సోమన్న, బూత్ కమిటీ అధ్యక్షులు రంజిత్, కరుణాకర్ ,రాము ,అంజి, శివ, వెంకటేష్, విష్ణు ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి గొంతుకల రుద్రవీణ దాశరథి
### - ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్
### - ఘనంగా దాశరథి 100వ జయంతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ కోటి గొంతుకల వీణ అంటూ నినదించిన ధిక్కారస్వరం నిజాం ప్రభుత్వంపై నిప్పుల పైన కాగిన దండోర దరువై సమాజ హితం కోసం సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహాకవి స్వాతంత్ర సమరయోధుడు అభ్యుదయ కవి మానవతావాది దాశరథి కృష్ణమాచార్యులు అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ పేర్కొన్నారు . సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రజల గొంతుకల రుద్రవీణ, ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యుల 100వ జయంతి వేడుకలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని పదును పెట్టిన దాశరథి పదునైన మాటలు పాటలతో ప్రజలను చైతన్యం చేసిన జనం కవి దాశరథి అని ఆయన అన్నారు. నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడని, రాష్ట్ర కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు పొందాడని ఆయన తెలిపారు. అగ్నిధార, రుద్రవీణ , మార్పు నా తీర్పు, నేత్రపర్వం, గాలిబ్ గీతాలతో కవితా సంపుటాలు ముఖ్యమైనవని, సినీగేయ రచయితగా ఎన్నో పాటలను రాసి సమాజాన్ని ప్రభావితం చేసిన ప్రజల కవి దాశరథి కృష్ణమాచార్య ఆయన తెలిపారు. కవులు ప్రజల కోసమే తన కవిత్వాన్ని రాయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడానికి తన కవితలను కొనసాగించాలని ప్రజా కవులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కావలి బాలస్వామి నాయుడు వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు, ముస్లిం మైనార్టీ నాయకుడు బాలేమియా, తెలంగాణ జానపద కళాకారుల సంఘం నాయకుడు గాయకుడు మల్లెపు నరసింహా, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు రాధాకృష్ణ, యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్ , టి ఆర్ టి యు నాయకుడు రంగస్వామి, డీఎస్పీ నాయకులు వెంకటస్వామి, కురుమూర్తి, వాల్మీకి సంఘం నాయకుడు విష్ణునాయుడు , బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి నాయకుడు ఎడవల్లి భాస్కర్, రెడ్డి సేవా సంఘం నాయకుడు కృపాకర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం నాయకుడు సుధాకర్ శెట్టి , క్షత్రియ సంఘం నాయకులు రాణా ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు కృషి
### - కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ , శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూరగాయల మార్కెట్ను ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల కూరగాయల మార్కెట్ ను శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా కూరగాయల మార్కెట్ లో అవసరమైన రోడ్డు, డ్రైనేజీ పనులను చేపట్టి ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. “డ్రైనేజ్ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి నేరుగా రోడ్డు డ్రైనేజ్ కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపాలిటి వారు ఎప్పటికప్పుడు చెత్త సేకరించి తీసుకెళ్లాలని, ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కిందట మార్కెట్ అధిక వర్షపాతంతో కూలి పోవడం జరిగిందని, ఆ తర్వాత మున్సిపాలిటీ వారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం జరిగిందని, అయినప్పటికీ సరైన వసతులు లేకపోవడం వల్ల కాంప్లెక్స్ ఇంకా పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదన్నారు. మార్కెట్ కాంప్లెక్స్ కు అవసరమైన పనులను చేపట్టి కూరగాయల విక్రయదారులకు, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే విధంగా అన్ని హంగులతో తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ మరియు వార్డు కౌన్సిలర్ రజక జయశ్రీ నర్సింహులు, మురళి, బాబర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని పూర్తి నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈరోజు జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుంచి మొత్తం 46 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగ రావు , జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిఎస్ఓ సుదర్శన్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వడ్వాట్ శివారులో ఉన్న మల్లికార్జున రైస్ మిల్లును నారాయణపేట జిల్లా డిసిఎస్ఓ సుదర్శన్ సోమవారము ఆకస్మికంగా తనకి నిర్వహించారు. గతంలో ఈ యొక్క రైస్ మిల్లు కొన్ని కారణాలచే అధికారులచే సీజ్ చేయబడినది. రైస్ మిల్లును యజమాని తిరిగి ప్రారంభించారదని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ యొక్క మల్లికార్జున రైస్ మిల్లును తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క రైస్ మిల్లు సీజ్ చేసిన నాటి నుంచి నేటి వరకు తిరిగి ప్రారంభించలేద ని తెలిపారు. ఈ యొక్క రైస్ మిల్ పై కోర్టులో కేసు నడుస్తుందని వారన్నారు, కోర్టు తీర్పు వచ్చేంతవరకు రైస్ మిల్లును ప్రారంభించరాదని యజమానులకు తెలిపారు. వీరు వెంబడి తహసిల్దార్ సతీష్ కుమార్, గిర్దవరి శ్రీశైలం, ఎస్సై ఎండి. అబ్దుల్ ఖాదర్, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ విద్యార్థి శ్రీనాథ్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన శ్రీనాథ్ జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి శ్రీనాథ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోల్డ్ మెడల్ ను బహుకరించడం జరిగింది. ఈనెల 20న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా తరఫున శ్రీనాథ్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. గోల్డ్ మెడల్ సాధించిన శ్రీనాథ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి పిటి శ్రీనివాసులు అభినందించడం జరిగింది. ఆగస్టు నెలలో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలలో శ్రీనాథ్ పాల్గొని ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ రషీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ ను సన్మానించిన బిజెపి నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన ఏఎస్ఐ గా కథలప్ప బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా ఏఎస్ఐ ను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, శక్తి సింగ్, జనార్దన్, డికే కిష్టప్ప,హన్మంతు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూర్ గ్రామానికి చెందిన పట్నం పెంటన్న అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతుని కుటుంబానికి మానవత్వంతో రూ.5వేలు ఆర్థిక సహాయం కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపించారు. పెంటన్న మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపించిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, దయ్యాల శేఖర్, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, గుండెల ఆంజనేయులు, దయ్యాల రమేష్, పట్నం సత్యన్న, వివేక్, రామచంద్రయ్య, మహేష్ రెడ్డి, నాగభూషణ్, కొండన్న, సుధాకర్, బండి చంద్రన్న, తదితరులు ఉన్నారు.

## మత్స్యకారులను బి సి (ఏ ) గా మార్చాలి, మండల మత్స్యకారుల సంఘం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మత్స్యకారులు బీసీ(డి) నుండి బీసీ(ఏ)కు వెంటనే మార్చాలని ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం రోజు మండల మత్స్యకారుల సంఘం ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం కాళ్ళ కుర్మయ్య మాట్లాదుతు మత్సకారుల అభివృద్ధి కోసం ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని, అందుబాటులో ఉన్న చెరువులు, కుంటలపై ముదిరాజ్ సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలి. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75% సబ్సిడీతో మంజూరు చేయాలని విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు కురుమయ్య తో పాటు గోపాలపేట్ మండల అధ్యక్షులు బి బాలరాజు, సురేష్, తలపనూరు కాశన్న, గోవర్ధన్, చెన్నారం బిచ్చన్న, రేవెల్లి మండల అధ్యక్షులు కృష్ణ అదే విధంగా శ్రీనివాస్ సైదులు, రాజయ్య, మల్లేష్, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొనడం జరిగినది.

## డిగ్రీ కళాశాల లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన లహరి గౌడ్ కు ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వామన్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తకోట మండలం అమడ బాకుల గ్రామానికి చెందిన పెద్దయ్య గౌడ్ ,మాధవి గౌడ్ దంపతుల కూతురు లహరి గౌడ్ మహబూబ్ నగర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లెక్చరర్గా ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడంతో సోమవారం వనపర్తి జిల్లా గౌడ సంఘం తరపున శాలువాతో సన్మానించి అభినందించారు. లహరి గౌడ్ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగి, ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ చిన్న వయసులో ఉన్నతమైన ఉద్యోగం సాధించడం గౌడ జాతికి గర్వించదగ్గ విషయం అని, గౌడ జాతి బిడ్డకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మాజీ వైస్ జడ్పీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వామన్ గౌడ్, సుమిత్ర వామన్ గౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, మదనాపూర్ మండలం మాజీ ఎంపీపీ, మదనాపూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మహాదేవన్ గౌడ్ ,వనపర్తి జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాగవరం వెంకటేష్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, వనపర్తి జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల బాలరాజ్ గౌడ్, వనపర్తి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తుల వినోద్ కుమార్ గౌడ్, వనపర్తి మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మదనపూర్ మండల గౌడ సంఘం సభ్యులు బలరాం గౌడ్, విజయ్ గౌడ్, అమడ బాకుల గౌడ సంఘం సభ్యులు రామచంద్రయ్య గౌడ్, రామకృష్ణ గౌడ్, రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి ఆన్లైన్ లో జియో ట్యాగింగ్ చేయాలి

### - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో జడ్పి సి.ఈ.ఒ యాదయ్య తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి ఆన్లైన్ లో జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటేందుకు మంచి వాతావరణం ఉన్నందున లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తల పై ఎప్పటికప్పుడు స్పందించి తగు చర్యలు తీసుకొని నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు. గరిష్ఠంగా మూడు రోజుల్లో నివేదిక పంపించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ప్రజావాణి ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ మీ అంత అందంగా ఉండారూ కదా స్మితమ్మ



**రేవల్లి మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు అఖిల భారత సర్వీసుల్లో రిజర్వేషన్లు అవసరమా అంటూ స్మితసభర్వాల్ ఐఏఎస్ చేసిన వ్యాఖ్యల పై బండారయిపాకుల గ్రామానికి చెందిన బి ఎస్ పి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మహేష్ ఒక ప్రకటన విడుదల చేసారు.స్మితసభర్వాల్ ఐఏఎస్ చేసిన వ్యాఖ్యలు అస్సలు సమంజసం కాదు.అందరూ మీ అంత అందంగా ఉండారూ కదా, కచ్చితంగా దివ్యాంగుల సామర్థ్యాన్ని అవమానించి కించపరచడమే అని చెప్పారు.దివ్యాంగుల సమర్థ్యం గురించి మాట్లాడుతూ ఇరా సింఘాల్ అనే దివ్యంగా మహిళా 2014లో ఆల్ ఇండియా నెంబర్ వన్ ర్యాంక్ సాధించారు. మార్కుల్లో ఆమెను ఎవరూ కూడా ఇప్పటికీ బీట్ చెయ్యలేదు. పదేళ్లుగా ఇరా సింగాల్ అనేక ఉన్నత పదవుల్లో సమర్థవంతంగా వర్క్ చేస్తున్నారు. మన మధ్య తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బెస్ట్ ఎగ్జాంపుల్ బాల లతా కూడా 12 ఏళ్ల పాటు సివిల్ సర్వెంట్ గా పని చేసినారు. బాలా లత తన సర్వీస్ నుంచి స్వచ్ఛందంగా బయటికొచ్చాక వందల మంది సివిల్ సర్వెంట్లను తయారు చేశారు. దివ్యాంగులైన వాళ్లు పైలెట్లు, డాక్టర్లు చాలా మందే ఉన్నారు. అత్యున్నత పదవిలో ఉండి దివ్యాంగ సమాజం ఆత్మగౌరవం దెబ్బతీసేలా స్మితా సబర్వాల్ ట్వీట్ చేసి ఉండకూడదు. దివ్యాంగుల హక్కుల పోరాడాల్సిన టైంలో వాళ్లను తీవ్రంగా నిరుత్సాహపరిచేలా, వాళ్ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నాం అని మళ్ళీ ఇలాంటి వాక్యాలు చేయవద్దు అని ఈ సందర్భంగా గట్టిగ తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### - బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నందున నిరసన తెలిపి, ఎమ్మార్వో కు బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున బీసీలతో అన్ని కలెక్టరేట్ ల వద్ద ధర్నాలు, నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటమోని కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కదిరే మధు, అరవింద్, పద్మావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్ తో సమావేశం 15 కోట్ల రుణమాఫీ

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహోపేత మైన నిర్ణయంతో ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకం చేపట్టాడని అందులో భాగంగా గోపాల్పేట మండలంలో నేటికీ దాదాపు 15 కోట్ల 80 లక్షల రూపాయలు మాఫీ అయినవని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లతో కలసి సమావేశం నిర్వహించారు ఏపీజీవీబీ బ్యాంకులో 2665 రైతులు లక్ష వరకు 14 కోట్ల 98 లక్షల రూపాయలు మాఫీ అయిందని ఎస్బిఐ బ్యాంకులో లక్ష వరకు 18 మంది రైతుల అకౌంట్లో 12 లక్షల 73 వేల రుణమాఫీ కావడం జరిగిందని తెలిపారు అంతకుముందుకు మండల కేంద్రంలో పర్యటించి పాత గ్రామపంచాయతీ పాత మండల కార్యాలయం భవనాలను పరిశీలించారు ప్రస్తుతం కుట్టుమిషన్ కేంద్రంలో అసౌకర్యాలు ఉన్నాయని చిన్నారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన భవనాలను పరిశీలించారు చిన్నారెడ్డి వెంట ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు నాగన్న గౌడ్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి దసరాజుల భాస్కర్ సహదేవుడు కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి గడ్డం వినోద్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం ప్రవీణ్ కుమార్ పెబ్బేరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీల కు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను తక్షణమే ప్రారంభించండి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ రాష్ట్ర పిలుపుమేరకు తహాసిల్దర్ జయరములు కు వినతి పత్రం అందజేశారు అనంతరం ఓ బీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సింగారం అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి, గత ఎన్నికల్లో కామారెడ్డి సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతానని ఆరు నెలలు గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ" రిజర్వేషన్ సంగతి మర్చిపోయి స్పందించకుండా ఉండడం సరికాదన్నారు 23% ఉన్న బీసీ రిజర్వేషన్ 42% కి పెంచాలి,తక్షణమే రాష్ట్రంలో రాబోయే సంస్థ గత ఎన్నికల దృష్ట్యా బిసి కులాల వారిగా ముదిరాజు, గౌడ,కుమ్మర,మంగళ,చాకలి, విశ్వకర్మ సామాజిక వర్గాలను అన్ని రంగాలలో ఉన్నత విద్య విషయంలో ప్రత్యేక కార్పొరేషన్ లోన్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి,లేని పక్షాన రాబోయే రోజుల్లో లక్షమంది బీసీలతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు వెంకటప్ప, మనికప్ప,చిన్నరాములు,పకీరప్ప, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

### సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి: -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి ఐ, ఎస్ ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒక వేల సైబర్ నేరాలకు గురైతే డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

### క్యాతన్ పల్లి హై స్కూల్ విద్యార్థినీలకు మౌలిక వసతులు కల్పించాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సర్వే లో భాగంగా సోమవారం క్యాతన్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సర్వే చేయడం జరిగింది.విద్యార్థుల సమస్యలు గూర్చి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థుల సోషల్ , హిందీ పాఠ్య పుస్తకాలు రాలేదు అన్నారు, ఆట స్థలంలో పిచ్చి మొక్కలు, వర్షంపు నీటి తో నిండి ఉంది,మరియు టాయిలెట్ రూమ్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నా పరిస్థితి ఉందన్నారు తక్షణమే పాలకులు స్పందించి పాఠ శాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

### నూతన జిల్లా లేబర్ ఆఫీసర్ గా పి.మహేష్ కుమార్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సహాయక కార్మిక జిల్లా నూతన అధికారి గా పి మహేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. గతంలో గద్వాల్ జిల్లా లేబర్ ఆఫీసర్ గా పనిచేసి శుక్రవారం నుండి నారాయణపేట జిల్లాకు కొత్త గా కార్మికశాఖ జిల్లా అధికారి వచ్చారు. అంతకు ముందు ఇక్కడ పనిచేసిన జిల్లా లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా కి బదిలీ పై వెళ్లినట్లు తెలుస్తుంది.

## ప్రతి విద్యార్థిచట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఇటిక్యాల మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ నందు మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిలుగా ఇటిక్యాల ఎస్ ఐ వెంకటేష్ ఐసీడీస్ సూపర్ వైసర్ సంధ్య హాజరై బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలనీ తెలిపారు, చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాబావం తో ఉండాలని తెలిపారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు మరియు ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఎవరైనా ముట్టుకున్నప్పుడు ఏది సురక్షితం ఏది ఆసురక్షితం అనే విషయం తెలుసుకోవాలి. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.. వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీ కి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మధ్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లు కు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు. మరియు మహిళా సాధికారత, బేటి బచావో బేటీ పడవో, ఉమెన్ ఎంపవర్మెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీపిఎస్ రవి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పగుటన్న , గోవింద్ ఉమెన్ హబ్ సరోజ నాగరాజ్, సఖి కేంద్రం జ్యోతి ,భరోసా ,శిరీష చైల్డ్ హెల్ప్ లైన్ యాదగిరి ఉపాద్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 23 నుంచి 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే పెంచాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరోల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దయాకర్ రెడ్డి కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలు 23 శాతం నుంచి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రిజర్వేషన్ సంగతి మరిచిపోవడం విడ్డురమ్మన్నారు. బిసి రిజర్వేషన్ 42శాతం తక్షణమే పెంచి రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిసి కులాల వారీగా ముదిరాజు, కుమ్మరి ,గౌడ ,మంగలి, చాకలి, విశ్వకర్మ, సామాజిక వర్గాల అన్ని రంగాల్లో ఉన్నత విద్య, సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఉచితంగా ఎలాంటి వడ్డీ, పూచికత్తు లేకుండా 10 లక్షల రూపాయలు రుణాలు ఇస్తామన్న హామీలు అమలు పరచి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని చెప్పి కురుమలను మోసం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షాన రాబోయే రోజుల్లో లక్షల మంది బీసీలతో ధర్నాలు, నిరసనల తో కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరోల రవికుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా ఓబీసీ కార్యదర్శి వి మల్లేష్, బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, మాగనూరు మాజీ అధ్యక్షులు జయానంద రెడ్డి, శక్తి సింగ్ ,భీమ్ రాజ్, భరత్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల భారీ ధర్నా ర్యాలీ



### - కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలి

**నారాయణపేట మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని నారాయణపేట జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ దగ్గర సోమవారం రోజు భారీ ధర్నా చేసారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై ర్యాలి నిర్వహించారు. మున్సిపల్ పార్క్ దగ్గర జరిగిన ధర్నాలో ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం బాలమణి, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వము 15 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ గారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను 18,000 ఫిక్స్ వేతనం గా నిర్ణయించాలి. ఆశాలకు గత గత 20 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీసు నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని నిబంధనను ఎత్తివేయాలని వారు కోరారు. గతంలో ఇచ్చినట్టుగానే ఆశా వర్కర్ల వేతనాలు ప్రతినెల ఐదో తారీకు లోపు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ప్రమాద భీమా సౌకర్యాన్ని 50 లక్షలు ఇవ్వాలన్నారు . ఈ కార్యక్రమంలో. సిఐటియు జిల్లా నాయకులు గోవిందరాజ్, జోషి యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ,మాట్లాడారు ఎంనాయకులు శశికళ అనురాధ రాధిక, నాగమణి శాంతి ,పద్మ,బాలామణి,శివమ్మ,షభేరా జైనాభి, అమృతమ్మ,పాటూ జిల్లాలోని వివిధ పి హెచ్ సి ల నుండి 550 మంది ఆశలు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..



### - తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన -బిజెపి ఓబీసీ మోర్చా

**నారాయణపేట మేజర్ న్యూస్:** బీజేపీ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం పిలుపు మేరకు జిల్లా కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసనగా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారని, గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్దిదారుని ఖాతాలో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని అన్నారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోరీదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్షకోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇంతవరకు ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు నోచుకోలేదు, సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుందని ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో బిసి లకు ఇచ్చిన హామీల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరిస్తూ వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని డిటి కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమంలో ఒబిసి మోర్చా నగర అధ్యక్షుడు నక్క సత్యనారాయణ, కృష్ణ శ్రీనివాస్ రెడ్డి ,సాయిబన్న తదితర ఓబీసీ మోర్చ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 60 మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అందులో పంటి సమస్యల గల నలుగురు విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి రావలసిందిగా వైద్యులు ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు సూచించారు. అనంతరం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి పౌష్టికాహారం తీసుకోవాలని సుచనలు, సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, అంగన్వాడి టీచర్ అనిత, వైద్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల ఈదమ్మ తల్లి దేవాలయం దగ్గర భక్తుల సౌకర్యార్థం నూతన ట్రాన్స్ పార్మర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు



**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ ప్రజల ఆరాధ్య దేవత ఈదమ్మ తల్లి దేవాలయం దగ్గర కరెంట్ సమస్య గురించి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి దృష్టికి మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య నాగరాజు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు తీసుకోని వెళ్ళడం జరిగింది. సమస్య ను మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేసిన వెంటనే మంత్రి వర్యులు విద్యుత్ శాఖ అధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మంత్రి గారి ఆదేశానుసారం వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు భక్తుల సౌకర్యర్థం నూతన ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిదంగా మున్సిపాలిటీ నుండి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క నూతన ట్రాన్స్ పార్మర్ ను మరియు వీధి దీపాలను మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు బాలస్వామి , అబ్దుల్ నయుమ్ , షేక్ రహీం పాష , మున్సిపల్ కమిషనర్ , విద్యుత్ శాఖ ఏఈ, మరియు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్ జి – 42)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ పనుల నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్) కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ పట్టణాలు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో కూడా ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటు పాట్లు ఉంటే సరి చేసుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్ లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, ఈ.డి.యం శివ పాల్గొన్నారు.

## గుడి హుండీ దొంగతనం కేసును ఛేదించిన అయిజ పోలీసులు, ఇద్దరు నిందితులు అరెస్టు మరియు రిమాండ్



**అయిజ మేజర్ న్యూస్ :** శనివారం 20.07.2024 రోజు రాత్రి 11గంటలకు 1) బుడగ జంగాల మారెప్ప %ం/శీ% జమ్మన్న .వయస్సు : 22 సం"లు వృత్తి– పినైల్ బిజినెస్ –%= /ా% అయిజ అను వ్యక్తి మరియు అతని స్నేహితుడైన బుడగ జంగాల ఊరుకుంద %ం/శీ% జమ్మన్న వయసు 24 %తీ/శీ% అయిజ ఇద్దరు కలిసి జల్సా లకు అలవాటు పడి ఎలాగైనా డబ్బు సంపాదిం చాలని ఉద్దేశంతో చిన్న తాండ్రపాడు శివారులో ఉన్న సత్యమాంబ గుడి దగ్గరికి వెళ్లి తమ వద్ద తెచ్చుకున్న రాడ్డుతో తాళం పగలగొట్టి హుండీ ఎత్తుకొని వెళ్లినారు ఆ విధంగా దొంగిలించిన హుండీ డబ్బులను పంచుకుందామని రాయచూరు రోడ్డు వైపు వెళుతున్న క్రమంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఐజ పోలీసులు చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకుని విచారించగా తాము దొంగతనం చేసిన విషయాన్ని వెల్లడించడం జరిగింది. ఇది తన మొదటి దొంగతనం కాదని గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని చాగదొన గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో కూడా గత నెల 28వ తేదీన హుండీ లోని డబ్బులను దొంగలించి వచ్చిన డబ్బును పంచుకున్నారు. బుడగ జంగాల మారెప్ప అతని స్నేహితుడైన %ూ%2– బుడగ జంగాల ఊరుకుందా ఇద్దరు ఇద్దరి దగ్గర నుండి 3275 రూపాయలు మరియు ఒక బైక్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.కేసును చేదించడంలో ప్రతిభ చూపిన అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రతేకంగా అభినందించారు.

## లక్ష్మాపూర్ గ్రామము నుండి చెంచు పలుగు తండకు బీటీ రోడ్డు వేయాలంటూ సిపిఎం పార్టీ నిరసన.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అచ్చంపేట మండల పరిధిలో గల చెంచు పలుగు తండా గ్రామములో పర్యటించి గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ప్రధానంగా లక్ష్మాపూర్ నుండి చెంచు పలుకు తండ వరకు బీటీ రోడ్డు వేయాలని సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, రేషన్ కార్డు లేని వాళ్లకు రేషన్ కార్డులు ఇవ్వాలని, సిపిఎం బృందం ముందుకు సమస్యలను వివరించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ లు మాట్లాడుతూ 2023 అక్టోబర్ నెలలో లక్ష్మాపూర్ నుండి చెంచు పలుగు తండ వరకు బీటీ రోడ్డు వేయాలని పనులు ప్రారంభించినారని, ఇప్పటివరకు రోడ్డును పూర్తి చేయలేదని, బడ్జెట్ లేదని రోడ్డు పనిని వాయిదా వేయడం జరిగిందని అన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు లేక తండా ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2007 సంవత్సరంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశామని ఇప్పటివరకు కూడా తండావాసులకు పట్టాలు ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని అన్నారు. ధరణి సమస్యలను పరిష్కరించాలని, రేషన్ కార్డు లేని వారికి అర్హులైన వారికి పింఛన్లు ఇచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. లేనిచో ఈనెల 29వ తారీఖు నాడు అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అఖిలేష్, తండా ప్రజలు రవీందర్ రవి నాయక్, భాస్కర్, మహిళలు దేవి లీ, పింప్లి, లక్ష్మి, టీకే నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ అమలు చేయాలని నిరసన...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిసి డిక్లరేషన్ అమలు చేయాలని ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర రవి గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ సెక్షన్ అధికారినికి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జ్ అశోక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి ప్రచారంలో బిసి డిక్లరేషన్ 22 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు, గొల్ల కురుమలకు రెండో విడత గొర్రె పిల్లలను ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు, లేనియెడల బీసీలందరం ఏకమై ఆందోళన చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నరసింహ, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేందర్ గౌడ్, చందు, నరేష్ చారి, నరేష్ గౌడ్, బాలరాజు గౌడు, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్ డు వేతనం18 వేల రూపాయలు ఇవ్వాలి

**- కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆశ వర్కర్లు - సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశ వర్కర్లకు పిక్స్ డు వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా వర్కర్లకు ఎగ్జామ్ పెట్టే పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటి యు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో కి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18వేల రూపాయలు, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని,ఆశా వర్కర్ల సమస్యలను ఇబ్బందులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా రిస్క్ అలవెన్స్, పి ఆర్ సి, ఏరియర్స్, 50 లక్షల ఇన్సూరెన్స్ హామీలు ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వర్ధన్ పర్వతాలు ఉపాధ్యక్షులు పొదిల రామయ్య కోశాధికారి గుంపల్లి అశోక్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయానికి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన సామాజిక ఉద్యమకారులు**



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొత్త గా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనానికి ప్రముఖ సాహితీవేత్త,కవి, పండితులు,పరిశోధకులు,విమర్శకులు శతాధిక గ్రంథకర్త,కీ.శే. డా.కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు సామాజిక ఉద్యమకారులు వి.రాజశేఖర్ శర్మ, దుగ్యాని వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. డా.కపిలవాయి లింగమూర్తి గారు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి గ్రామాన్ని దర్శించి మరుగున పడిన గ్రామాల చరిత్రను,దేవాలయాల చరిత్రను వెలికి తీసి జిల్లా చరిత్రకు ఒక సుస్థిర రూపం కల్పించినారని,ఇప్పటికి పాలమూరు జిల్లాలోని ఏ దేవాలయాల చరిత్రకైనా వారి పాలమూరు జిల్లా దేవాలయాలు పుస్తకమే ఆధారమని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కవులకు, కళాకారులకు,మిత్రులకు మార్గదర్శనము చేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దినారని,గ్రంథాలను కొనుగోలు చేసి దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పంపిణీ చేసి ఏడు దశాబ్దాల సాహితీ సేవలకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2014లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రధానము చేసినది.తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత తొలి గౌరవ డాక్టరేట్ అందుకున్నది వీరే. వీరు రాష్ట్రవ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా ఎన్నో పురస్కారాలు, సన్మానాలు,బిరుదులు అందుకున్నారని,ఎన్నో సాహిత్య సంస్థలకు సేవలు అందించినారనీ అవిశ్రాంతంగా,నిస్వార్ధంగా జీవితాంతం వారు చేసిన సాహితీసేవలను గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి మాన్యులు,కీ.శే. డా.కపిలవాయి లింగమూర్తి స్మారక గ్రంథాలయము అని పేరు పెట్టాలని కలెక్టర్ కు ఇచ్చిన విన్నపంలో విజ్ఞప్తి చేశారు.

రేణు శ్రీ కి మెరుగైన వైద్యం అందించాలి.

## శ్రీ చైతన్య యజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లోని కొత్తపేట ప్రాంతంలో ని శ్రీ చైతన్య కాలేజీలోచదువుతున్నటువంటి రమావత్ రేణు శ్రీ, బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరం, మార్కులు తక్కువ వస్తున్నాయని నేపంతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యానికి అయ్యే ఖర్చు శ్రీ చైతన్య యజమానిమే భరించాలని, తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం , చేదురుబావి తండకు చెందిన గిరిజన విద్యార్థి రేణు శ్రీ. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పిల్లలతో చెలగాటమాడుతూ మార్కుల వేట కోసం తమ ఆర్థిక దోపిడీని కొనసాగించడం కోసం పిల్లల మీద ప్రయోగం చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు అన్నారు. ఇటువంటి కాలేజీని తక్షణమే తమ గుర్తింపును రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన నిలబడాలని వారు అన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ రేణు శ్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అమ్మాయి పక్షాన పోరాటం చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని పోలీసు శ్రీ చైతన్య యజమాన్యం వైపు ఉత్తస్తు పలకడం దుర్మార్గమన్నారు. అమ్మాయికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## బండ ప్రకాష్ గారి పిలుపు మేరకు బీసి- డి నుండి బీసి - ఏ కు మార్చుట కొరకై మత్స్యకారులకు చట్టబద్ధంగా రావలసిన అవకాశాలను పొందే విధంగా పెంట్లవెల్లి , కోడేరు మండలాల ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** బండ ప్రకాష్ గారి పిలుపు మేరకు బీసీ "డీ"నుండి బీసీ "ఏ" మార్చుట గురించి మత్స్యకారులకు చట్ట బద్ధంగా రావాల్సిన అవకాశాలను పొందే విధంగా కుంటలు చెరువులు నదులలో పూర్తి హక్కు మత్స్యకారులకు దక్కే విధంగా అవకాశం కల్పించాలని "డాక్టర్ పగిడాల శ్రీనివాస్"గారి ఆధ్వర్యంలో ఈ రోజు కోడెర్ మండలంలోని ఎమ్మార్వో కు మరియు పెంట్లవెల్లి మండలలోని ఎమ్మార్వో కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యా వెంకటస్వామి,జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అల్లోజీ, పెంట్లవెల్లి మండల మత్స్య శాఖ అధ్యక్షుడు కుమార్,కొమ్ముల ఆంజనేయుడు, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూజాప్యం చేయవద్దని చెప్పారు. సోమవారం 74 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హస్టల్ సీట్ల వంటివి ఉన్నాయి. అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## ప్రవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు. సిడిపిఓ దమయంతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలను నడిపించాలని సిడిపిఓ దమయంతి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమం సిడిపిఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని, ప్రవేటు పాఠశాలలో చేర్పించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రమేష్, వెంకటేష్ ,ఏ సి డి పి ఓ కమల, సూపర్వైజర్లు విజయమనెమ్మ, రాజేంద్ర, స్వర్ణలత, అంగన్వాడీ టీచర్స్ సంధ్య, సుగుణ, భారతి, చంద్రకళ, విజయ, కవిత చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి.



**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో గల రామాపురం గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధ్యయనం చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ, రామాపురం గ్రామ కార్యదర్శి బత్తిని రాజు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వార్డుల్లో సిసి రోడ్లు వేయాలి, డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి, రోడ్లపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలి, మంచినీటి ట్యాంకులను కూడా పరిశు భ్రంగా ఉంచాలి,అటవీ భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి, ధరణిలో పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి, లావణి పట్టా భూములకు ఆన్లైన్లోపట్టా మార్పిడి చేయాలి, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇద్దరమ్మ ఇండ్లు ఇవ్వాలి, వర్షాకాలంలో ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తాయి అందుకు కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, దోమలకు ఫాగ్ స్ప్రే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, కురుమయ్య, రామకృష్ణ, సుధాకర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతార్....!

### - కల్వకుర్తిలో రెచ్చిపోతున్న రియల్ మాఫియా
### - తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతిన వైనం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో సర్వే నెంబర్ 746/ఈ/1 లో ఓ కౌన్సిలర్ భర్త, బీఆర్ఎస్ నేత నాలుగు ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి గత రెండు నెల క్రితం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి డోజర్ సహాయంతో వెంచర్ లో ఉన్న ప్లాట్ల రాళ్ళను తొలగించిన విషయం పాఠకులకు విధితమే, అనుమతులు లేని వెంచర్లు ఏర్పాటు చేయరాదని, ఆ వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేస్తే ప్రజలు నష్టపోతారని గతంలోనే మున్సిపల్ అధికారులు సదరు నేతకు సూచనలు చేశారు, అధికారుల ఆదేశాలను బేఖాతార్ చేసే విధంగా అక్రమ వెంచర్లకు అలవాటుపడ్డ సదరు నేత "నన్ను ఎవరు ఏం చేస్తారు లే" అన్న చందంగా యదేచ్ఛగా తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతి "హా" అనిపించుకున్నారు, అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన ఎంతోమంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక నానా ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, ఓ రాజకీయ నేత, ఓ అధికారి, అండదండలతోనే సదరు నేత ఈ అక్రమ వెంచర్లకు తెర లేపారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి, ప్లాట్ల రాళ్లు తొలగించామని చేతులు దులుపుకుంటున్న మున్సిపల్ అధికారులు, అక్రమ వెంచర్ల లో, ప్లాట్లు కొనుగోలు చేయొద్దని సూచిక బోర్డు ఏర్పాటు చేస్తే ప్రజలు నష్టపోయే అవకాశం ఉండదని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు అక్రమ వెంచర్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ వెంచర్లలో తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్ళీ పాతిన వెంచర్ నిర్వాహకులపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వెంచర్ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ కు సూర్య ప్రతినిధి చరవాణిలో వివరణ అడగగా వెంచర్ లో మళ్లీ రాళ్లు పాతిన విషయం తమ దృష్టికి రాలేదని పున: పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2018 నుండి సైన్స్ గ్రూపులు ఎంపీసీ మరియు బైపిసి మంజూరు చేశారు. కానీ ఎంపీసీ బైపిసి బోధించడానికి సైన్స్ అధ్యాపకులను నియమించలేదన్నారు. అతిధి అధ్యాపకులు నియమించి వారి యొక్క జీతభత్యాలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు కానీ గత సంవత్సరం 2023 24,సంవత్సరంలో ఎన్నికల కోడ్ నందున జీతభత్యాలు మంజూరు కాలేదు ఈ కళాశాల యందు సుమారు 275 మంది విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి వచ్చి కళాశాలలో చదువుతున్నారన్నారు. ఒక సంవత్సరము నుంచి జీతాలు రాక అధ్యాపకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షలను వెంటనే విడుదల చేయాలని కోరారు. గట్టు మండల కేంద్రంలో ఆరగిద్ద జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, 2010, 2011వ సంవత్సరంలో హై స్కూల్ గా అప్డేట్ చేయడం జరిగిందని, మంజూరైన పోస్టులు మూడు మాత్రమే సోషల్ ఇంగ్లీష్ మాథ్స్ పోస్టులకు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి స్థానంలో విద్యా వాలంటీర్లను కేటాయించాల్సిందిగా కోరారు. కేటి దొడ్డి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయంలో మరుగుదొడ్లు మూత్రశాలలు లేనందున విద్యార్థులు కాంపౌండ్ బయట వచ్చి మలమూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి దాపురించిందని, మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐజ ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సమస్య, వంట రూమ్ లేనందున రోడ్డు కు ఇరువైపులా వెళ్లాల్సి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అలాగే చుట్టుపక్కల కాలనీవాసులు బహిర్ముఖంకి వెళ్లడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, నీటి వసతి కల్పించాలని, లేకుంటే బోర్ వసతి కల్పించాలని కోరారు. ప్రభుత్వ వసతిగృహాలలో సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా జిల్లా కేంద్రంలో బీసీ బాలురు కళాశాల వసతి గృహంలో శిధిలా వ్యవస్థ చేరింది కావున నూతన భవనాన్ని నిర్మించి కాలనీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గట్టు మండల కేంద్రం నుంచి 30 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు, 8 మంది ఉపాధ్యాయులు మాత్రమే బదిలీ పై వచ్చారు.. దాదాపుగా ఉపాధ్యాయుల కొరత గట్టు మండల కేంద్రంలో చాలా ఉందని, డిఎస్సి నుంచి ఉపాధ్యాయులు వచ్చేంతవరకు విద్యా వాలంటరీ నియమించి గట్టును గట్టెక్కించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## కెనరా బ్యాంక్‌లో రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు అందజేత..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దాపూర్ కెనరా బ్యాంక్ లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రుణమాఫీ మంజూరైన 84. మందికి సోమవారం మళ్లీ కొత్త రుణాలను గ్రామ వ్యవసాయ విస్తీర్ణధికారి గణేష్ ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ రంజిత్ అందజేశారు. పెద్దాపూర్ గ్రామానికి చెందిన 264 మంది కి గాను మొదటి విడతలో 117 మంది కి మాఫీ అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే మొదటి దఫలో మాఫీ రాని రైతులు రుణమాఫీ మీద సందేహాలు ఉన్న రైతులు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్ గణేష్ లను గ్రామ రైతు వేదికలో వెళ్లడం మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757